# చిరస్మరణీయులైన నగరాల ప్రముఖులు

విజయవాడ నగరంలో నగరాలు సామాజిక వర్గానికి ఒక ప్రముఖ చరిత్ర, నగర రాజకీయాల్లో ప్రత్యేక స్థానం వుంది. 1920లో ప్రారంభించబడిన స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న ప్రథమ సత్యాగ్రహి తమ్మిన నరసింహం పాత్రుడు 1928 నాగపూర్ జాతీయపతాక సత్యాగ్రహంలో పాల్గొన్న దేశభక్తులు పోతిన గణపతిరావు పాత్రుడు, బంక అచ్చయ్యపాత్రుడు. ఆ తరువాత మరుపిళ్ళ చిట్టినాయకత్వంలో నగరాలు దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను తృణప్రాయం గాఎంచి స్వాతంత్ర్య సమరభేరి మ్రోగించి విజయమో వీర స్వర్గమో అంటూ ఉద్యమించి కారాగార శిక్షలు అనుభవించిన వారిలో నగరాల సామాజిక వర్గం ఎంతో ముందున్నది. మరుపిళ్ళ చిట్టి విజయవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులుగా, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేశారు. అయ్యదేవర కాళేశ్వరరావు పంతులు అధ్యక్షులుగా ఉన్న హయాంలో ఉపాధ్యక్షులుగాను, ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ కిసాన్ మజ్దూర్ ప్రజాపార్టీ ప్రధాన కార్యదర్శిగాను చిట్టిగారు పనిచేశారు. 1955లో ఒకసారి, 1967లో మరొకసారి చిట్టిగారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శాసనసభకు ఎన్నికయ్యారు. కామ్రేడ్ తమ్మిన పోతరాజు సిటి కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శిగా, రాష్ట్ర కమిటీ సభ్యులుగా పనిచేసి, 1952లో ఒకసారి 1962లో మరొకసారి కమ్యూనిస్ట్ పార్టీ అభ్యర్థిగా శాసనసభలో అడుగుపెట్టారు. పోతిన చిన్నాగారు 1978లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శాసనసభ్యులుగా గెలిచారు. తామ్రపత్ర గ్రహీత పోతిన వెంకన్న, గాంధేయవాది వాండ్రాసి పోతన్న నగర కాంగ్రెస్ పార్టీలో కీలకపాత్ర పోషించారు. విశాఖపట్నం పెందుర్తి నియోజకవర్గం నుండి పోతిన సన్యాసిరావు పాత్రుడు స్వతంత్ర్య అభ్యర్థిగా విజయం సాధించి శాసనసభలో అడుగుపెట్టారు. కార్మిక వీర రాంపిళ్ళ సయ్యద్ అప్పలస్వామి పాత్రుడు భారత జాతీయ కార్మిక సంఘ సభ్యులుగా పనిచేశారు. అనేక కార్మిక సంఘలను నెలకొల్పి వాటిని సమర్థవంతంగా నడిపిన కార్మిక వర్గ పక్షపాతిగా కీర్తి గడించారు. నగర కమ్యూనిస్ట్ పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేసిన కొరగంజి శేఖర్‌బాబు వందకుపైగా కార్మిక సంఘాలు స్థాపించి, కార్మికవర్గ ప్రగతి సారథిగా గుర్తింపబడ్డారు. 1956లో విజయవాడ పురపాలక సంఘ ప్రథమ అధ్యక్షులుగా పోతిన గణపతిరావు పాత్రుడు ఎన్నికై నగరాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. కార్పొరేషన్‌గా రూపొందిన తరువాత అడ్డూరి రాములు, కాంగ్రెస్ కార్పొరేటర్‌గా గెలిచి స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. పణుకు శేషగిరిరావు కార్పొరేటర్‌గాను, విజయవాడ గుంటూరు తెనాలి అర్బన్ డెవలప్‌మెంట్ ఆథారిటీ సభ్యులుగా పనిచేశారు. శ్రీమతి బాయన రమాదేవి, శ్రీమతి యిద్దిపిల్లి శైలజ, కార్పొరేటర్లుగా నగరాభివృద్ధికి విశేష కృషి చేశారు. యిలా నగరాల సామాజిక వర్గం, అన్ని వర్గాలతోనూ, అన్నిరాజకీయ పార్టీలతోనూ కలిసి ప్రయాణం చేస్తూ ప్రత్యేక గుర్తింపును పొందారు.

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులో నగరాల ఎమ్మెల్యేలు



కీ॥శే॥ తమ్మినపోతరాజు
స్వాతంత్ర్య సమరయోధులు
మాజీ శాసనసభ్యులు
విజయవాడ



కీ॥శే॥ సర్దార్ మరుపిళ్ళ చిట్టి
స్వాతంత్ర్య సమరయోధులు
మాజీ శాసనసభ్యులు
విజయవాడ



కీ॥శే॥ పోతిన చిన్నా
స్వాతంత్ర్య సమరయోధులు
మాజీ శాసనసభ్యులు
విజయవాడ



కీ॥శే॥ పోతిన సన్యాసిరావు
మాజీ శాసనసభ్యులు
పెందుర్తి, విశాఖజిల్లా



కీ॥శే॥ సయ్యద్ రాంపిళ్ళ అప్పలస్వామి గారు
కార్మిక నాయకులు
విజయవాడ



కీ॥శే॥ పోతిన గణపతిరావు పాత్రుడు
విజయవాడ పురపాలకసంఘ మాజీ ఛైర్మన్
విజయవాడ



కీ॥శే॥ పోతిన వెంకన్న
స్వాతంత్ర్య సమరయోధులు
తామరపత్ర అవార్డు గ్రహీత
విజయవాడ



కీ॥శే॥ ఆచార్య బి.వి.యస్. పాత్రుడు
ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్
విశాఖపట్నం